విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

వేగంగా గృహనిర్మాణ పనులు చేపట్టాలి:కమిషనర్

విశాలాంధ్ర-చిత్తూరు : నగరపాలక పరిధిలోని జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనులు వేగంగా జరిగేలా హౌసింగ్ అధికారులు, అమినిటీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని నగర కమిషనర్ జె అరుణ చెప్పారు. కమిషనర్ బుధవారం ఉదయం దొడ్డిపల్లి హౌసింగ్ లేఔట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా లేఔట్ లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలపై సంబంధింత అమినిటీ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. బిఎల్ స్టేజి లో ఉన్న గృహాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పనులు నిరంతరం జరిగేలా చూడాలని, మార్చి 15 కల్లా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలన్నారు. అనంతరం నిర్మాణ పనులు జరుగుతున్న పలు గృహాలను తనిఖీ చేశారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సహకారాన్ని వేగంగా అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి, ఎంహెచ్వో డా.లోకేష్, హౌసింగ్ ఏఈ శ్రీధర్, సూపర్వైజర్ అధికారులు లోకనాథం, ఆదాము, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రలో ఉద్రిక్తత: లోకేష్ ను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు రూరల్ మండలంలో యువ గళం పాదయాత్ర నిర్వహిస్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను పోలీసులు అడ్డుకున్నారు దీంతో తీవ్ర ఉధృత పరిస్థితి నెలకొంది . చిత్తూరు రూరల్ మండలం ఎస్ ఆర్ పేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద లోకేష్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తుండగా సభకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో టిడిపి కార్యకర్తలకు పోలీసు ల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం తోపులాటలు చోటుచేసుకున్నాయి దీంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో పోలీసుల తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో వన్ ప్రకారం రోడ్డుమీద సమావేశం నిర్వహించడానికి అనుమతి లేదంటూ పోలీసులు లోకేష్ కు వివరించారు. అందుకే ప్రత్యామ్నాయంగా సభ ఎక్కడ పెట్టుకోవాలో చూపించాలని ముందుగానే పోలీసు లకు విన్నవించడం జరిగిందని లోకేష్ తెలిపారు. సభ ఎక్కడ పెట్టుకోవాలో మీరే చెప్పండి అంటూ చిత్తూరు డిఎస్పి ని ప్రశ్నించారు. అనంతరం లోకేష్ చిన్న స్టూల్ పై నిలబడే ప్రజల ను ద్దేశించి కొంసేపు ప్రసంగించారు. సభ పెట్టుకోవడానికి ఎక్కడా అనుమతి ఇవ్వకపోవడంతో ఎక్కడ పెట్టుకోవాలి అని పోలీసులను ప్రశ్నించారు . జగన్ కు భయమంటే ఏమిటో చూపిస్తానని లోకేష్ ఘాటుగా ప్రసంగించారు.

రైతులకు పంట నమోదు తప్పనరి:జిల్లా వ్యవసాయశాఖ అధికారి

విశాలాంధ్ర - కార్వేటినగరం : రబీ సీజన్లో సాగు చేస్తున్న పంటలకు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా అన్నారు. బుధవారం మండలంలో రబీ సీజన్ పంటలను నమోదు చేసుకున్న వారి పంటలను సూపర్ చెక్క చేయడం జరిగింది. అలాగే పలువురు రైతులు సాగు చేసి వేరుశెనగ, మినుములు, అలసంద, మామిడి పంటలను పరిశీలించింది. రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా అన్నూరు గొపిశెట్టిపల్లి, ఆకత్తూరు ఆర్బీకేలను. సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి. మాట్లాడుతూ రబీసీజన్లో సాగు చేసిన పంటలను వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పంట నమోదు విధిగా చేసుకోవాలని చెప్పారు. పంటనమోదు చేసుకోవడం వల్ల పంట బీమా, సున్నావడ్డీ, వంటి పలు పథకాలకు అర్హులవుతారని సూచించారు. ఈ క్రమంలో భాగంగా ఆర్కేవీవీపేట గ్రామం వద్ద మామిడిలో అంతరపంటగా సాగు చేస్తున్న మినుములు, అలసంద పంటను పరిశీలించారు. అదే విధంగా అన్నూరు వద్ద వరి పంటను పరిశీలించి. చీడపీడల నివారణకు పలు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజినల్ వ్యవసాయ అధికారి మధుసూదన్రెడ్డి, మండల వ్యవసాయ అధికారి హేమలత, ఏఈవోలు గాయత్రి, హేమాద్రి ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటిన ఐరాల క్రీడాకారులు

ఐల గురువిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడల్స్ తో సన్మానం

విశాలాంధ్ర - ఐరాల : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో కాకినాడ నందు ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అండర్- 14 బేస్ బాల్ బాలికల విభాగం నందు చిత్తూరు జిల్లా బాలికల జట్టు రెండవ స్థానం సాధించి, వెండి పతకం కైవసం చేసుకుంది. అందులో ఐరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు చెందిన క్రీడాకారులు రూప, వర్షిని, యువ శ్రీ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. అదేవిధంగా ఈనెల నాలుగో తేదీ నుండి ఆరవ తేదీ వరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు, పెద్దవీగి క్రీడా మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ అండర్ 14 బాలికల విభాగంలో చిత్తూరు జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మూడో స్థానం కైవసం చేసుకొని "రజిత"పతకం సాధించింది. జట్టులో ఐరాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కి చెందిన క్రీడాకారులు "దివ్యశ్రీ"యువ శ్రీ" మంచి ప్రతిభ కనబరిచి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఐల గురువిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గోపాల్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఈశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి క్రీడాకారులను అభినందించి వారికి మెడల్స్ తో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలకి కావాల్సిన క్రీడా పరికరాలను, సుమారు లక్ష రూపాయలతో కొనుగోలు చేసి అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పి ఎం సి చైర్మన్ రవీంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు ఎర్రయ్య, పీ.డీ.లు దేవా, శివ లకు అభినందనలు తెలియజేశారు

శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో లక్ష కుంకుమార్చన ప్రారంభం

విశాలాంధ్ర - చౌడేపల్లి : శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు 08నుండి 10వ తేది వరకు అత్యంత వైభవముగా జరుగుచున్న లక్ష కుంకుమార్చన కార్యక్రమములో మొదటి రోజు 08-02-2023 వ తేదీన 125 మంది దంపతులు పాల్గొన్నారు. వీరికి చైర్మన్ మిద్దింటి శంకర నారాయణ ఆధ్వర్యంలో సదరు దంపతులచే దేవస్థాన వేదపండితులు శ్రీ అమ్మవారికి లక్ష నామ మంత్రములతో దంపతులచే హోమము మరియు పూజాది కార్యక్రమములు నిర్వహించడము జరిగినది. ఈ కార్యక్రమములో పాల్గొన్న దంపతులు అభీష్టసిద్ధి కొరకు పూజలు చేసి శ్రీ అమ్మవారి కృపకు పాత్రులయినారు మరియు తొంబై సంవత్సరముల వయస్సు గల పుంగనూరు వాసి ప్రస్తుతము ముంబై నందు స్థిరపడిన యం. గోపీనాథ్ ప్రస్తుతము దేవస్థానము నందు జరిగిన అభివృద్ధిని చూసి శ్రీ అన్న ప్రసాద వితరణకు తన వంతుగా రూ. 8,000/- విరాళముగా వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి, మెంబర్లు పూర్ణిమ రాయల్ మోహన్, శ్రావణి భాను ప్రకాష్, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి శ్రీ అమ్మవారి దర్శన భాగ్యము కల్పించారు.

విద్యా ప్రమాణాలు పెంపుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలి:ఎంఈవో

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం విద్యాశాఖ అధికారి వేణుగోపాల్ రెడ్డి బుధవారం ఎంపీపీ స్కూల్ లు ఎం.జి.పల్లి (నెల్లిమందపల్లి), పి.యల్లంపల్లి, కుమ్మరపల్లి, అగ్రహారపల్లి , జీ .ఎర్రేపల్లి ను సందర్శించి విద్యార్థుల విద్య సామర్థ్య పై పరిశీలన చేసి గణితం పై పట్టు సాధించాలని సూచించారు.అలాగే మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు.. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలకు ఆటపాటలలో ప్రాథమిక విద్యను పరిచయం చేయాలని అన్నారు. విద్య ప్రమాణాలు పెంపుకు ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు. అనంతరం పొలకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శాంతకుమారి, ఉపాధ్యాయులు దేవరాజు నాయుడు, సరోజమ్మ, వెంకటరమణ, మధు, బాలాజీ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి స్తంభించిపోయింది

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

విశాలాంధ్ర - చిత్తూరు: జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి స్తంభించిపోయిందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. బుధవారం చిత్తూరు రూరల్ మండలం దిగు మాసాపల్లి నుంచి 13వ రోజు యువ గళం పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ముందుగా బీసీ నేతలతో సమావేశమైన లోకేష్ తదుపరి పాదయాత్ర కొనసాగించారు. పలుచోట్ల రైతులు స్థానిక ప్రజల ను ఉద్దేశించి లోకేష్ ప్రసంగించారు. వైసీ పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు నిర్వీర్య మయ్యి అన్నారు. నేడు ప్రభుత్వ పాలన తో విసుగెత్తి రాయలసీమ నుంచి ప్రజలు ఉపాధి కోసం పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం పాలనలో బీసీల కోసం అనే సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసిపి ఈ పథకాలన్నీ తుంగలో తొక్కిందన్నారు . టిడిపి అధికారంలోకి రాగానే కార్పొరేషన్లకు నిధులు కేటాయించి బీసీలు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించారని దుయ్య బద్దారు. 90 శాతం పూర్తయిన బీసీ భవన నిర్మాణాలను వైసిపి ప్రభుత్వం నిలిపి వేసిందని ఆరోపించారు. నేడు ప్రభుత్వ సలహాదారుల్లో 70 శాతం మంది సొంత సామాజ వర్గానికి చెందిన వారేనని ఆరోపించారు . రైతులకు గతంలో టిడిపి పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. నేను రైతులకు కనీసం డ్రిప్ పరికరాలను కూడా ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వ హయాంలో బీసీల అభివృద్ధికి ఆదరణ పథకం కింద మొదటి విడత లో 1000 కోట్లు ఖర్చు చేశామన్నారు. నేడు సామాన్య ప్రజల బతుకు బారమైంది అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని చెప్పారు. మరోపక్క పన్నులతో ప్రజలపై మోయలేని భారం మోపుతున్నా అని చెప్పారు. నేడు రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతున్న దని ,రానున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.

వైసీపీకి గృహసారథులు కన్వీనర్లు సైన్యంలా పనిచేయాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: వైసీపీకి గృహసారథులు కన్వీనర్లు సైన్యంలా పనిచేయాలని పుంగనూరు నియోజకవర్గ వైసిపి పరిశీలకులు జింక వెంకటాచలపతి అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో బుధవారం సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్ లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పథకాలపై పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని, పార్టీ అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలన్నారు. అలాగే సచివాలయ కన్వీనర్ల కిట్లు వచ్చాయని ఇందులో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు, గత రాక్షస పాలన-ప్రస్తుతం రాజన్న పాలనలో ఉన్న తేడాలు తెలిపే కరపత్రాలు ప్రజా మద్దతు పుస్తకం జగనన్న ఫోటోతో ఉన్న మొబైల్ స్టిక్కర్లు వీటిని సచివాలయల వారిగా అందజేస్తామన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధి పొందిన ప్రతి కుటుంబానికి స్టిక్కర్లు అతికించడమే కాకుండా లబ్ధి గురించి విస్తృత ప్రచారం చేయాలని తద్వారా గత పాలనలో ప్రస్తుతం ప్రభుత్వ పాలనలో, ఉన్న తేడాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మండల గ్రామ ఇన్చార్జిలతో కన్వీనర్లు గృహ సారధులు సమయంతో పనిచేసి పార్టీకి మంచి పేరు తేవాలన్నారు. అలాగే సీఎం పేదలకు మేలు చేస్తుంటే ప్రతిపక్ష టిడిపి నాయకులు జీర్ణించుకోలేక ప్రచారం చేస్తున్నారని , దీనిని తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని మార్గదర్శనం చేశారు. గత పాలన కంటే అన్ని విధాల వైఎస్ఆర్సిపి పరిపాలన బాగుందని విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మార్గదర్శకం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ ముని తుకారాం, సచివాలయాల కన్వీనర్ మురవత్ భాషా, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్ .ఎన్ .రెడ్డి ప్రకాష్, కాణిపాకం ఆలయ కమిటీ సభ్యులు ముప్పల నరసింహులు శెట్టి,ఏఎంసి ఉపాధ్యక్షుడు నాగరాజ ప్రసాద్ , సర్పంచ్ ఎన్ .ఏ షూకూర్, నటరాజ, మధు, వాసుదేవ రెడ్డి, రాణి, ప్రతాప్ రెడ్డి ,లక్ష్మీ దామోదర్, బి.సరస్వతి, ఉష నరసింహులు, పోకల ఉమాదేవి గంగయ్య, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, మంజుల మున స్వామి, పోకల చంద్ర, వైసిపి పరిశీలకులు రెడ్డి ఈశ్వర్ రెడ్డి, వల్లివేడు పృథ్వి రెడ్డి, వైసిపి నాయకులు గోవింద రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, షౌకత్, ఎస్. వి .రమణ , మునీశ్వర, శ్రీధర్ ,శంకరయ్య, రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ గెలుపు కోసం గృహసారుదులు కన్వీనర్లు సైనికుల్లా పనిచేయాలి

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఆర్ఆర్ కళ్యాణమండపం నందు మున్సిపల్ పరిధిలో ఉన్న కన్వీనర్లు గృహసారుదుల పరిచయ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ హలీం భాష మంగళవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నియోజకవర్గ పరిశీలికులు జింక చలపతి రాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం జిల్లా పరిషత్ మాజీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలికులు జింక చలపతి మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైయస్సార్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిచే విధంగా కన్వీనర్లు సైనికుల పనిచేయాలని సూచించడం జరిగింది పార్టీ గెలుపుకు కన్వీనర్లు గృహ సారుదులు ప్రధానమని తెలియజేశారు వార్డు పరిధిలో ఉన్న పార్టీ నాయకులు కౌన్సిలర్లు ఎక్కడికి అక్కడ కన్వీనర్లు గృహ సారధులను కలుపుకొని ఎప్పుడు ప్రజల్లోనే ఉండి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలుకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వాడ వాడల వివరించాలని కోరడం జరిగింది మరి ముఖ్యంగా నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని తద్వారా పార్టీ బలోపేతం కావడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కన్వీనర్ వరద రెడ్డి వైస్ చైర్మన్లు లలిత కుమారి కొండవీటి నాగేంద్ర వక్ బోర్డ్ చైర్మన్ ఎండి అమ్ము పార్టీ నాయకులు పక్కృద్దీన్ షరీఫ్ జయరాం రెడ్డి ఖాదర్ బాషా కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐలవారిపల్లెలో వైయస్సార్ అవ్వ ,తాత కంటి ప్రోగ్రాం

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - ఐరాల : ఐరాల మండలం మొరంపల్లి పంచాయతీ ఐలవారిపల్లెలో బుధవారం ఐరాల ప్రాథమిక కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్సార్ అవ్వ తాత కంటి ప్రోగ్రాం మరియు 104 ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ 65 మంది ప్రజలకు ఓ.పీ.లు చూసామని, వైయస్సార్ అవ్వ తాత కంటి ప్రోగ్రాం ద్వారా 25 మందిని ఆపరేషన్ కు, కంటి అద్దాలకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 104 ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ .సుధాకర్, ఎల్ సూపర్వైజర్ శంకరమ్మ, పి.యం. ఓ.ఓ. హరి ప్రసాద్, ఏఎన్ఎం గౌరమ్మ, యం. ఎల్. హెచ్. పి. హర్షిత మరియు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల తనిఖీలపై సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు:- రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న పథకాలను సమగ్రంగా తనిఖీ చేయాలని ఎంఈఓ సిద్ధరామయ్య అన్నారు. బుధవారం సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్, ఆరోగ్య కార్యకర్తలకు పాఠశాలల తనిఖీల పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు జగనన్న గోరుముద్ద, నాడు - నేడు పనులు, విద్యార్థుల ఆరోగ్య విషయాలు అన్నిటిని సమగ్రంగా పరిశీలించి నివేదికలలో రూపొందించాలని అన్నారు. పాఠశాలను తరచూ తనిఖీ చేయాలని ఎలాంటి జాప్యం చేయరాదని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సుగుణమ్మ ఏపిఎం చంద్రమోహన్, సిఆర్పిలు మునీర్ అహ్మద్ ,వేణుగోపాల్, మునీశ్వర, అశ్రుప్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్, సి ఓ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మీరు అడ్డుకోలేరు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మీరు ఎంత అడ్డుకున్న ప్రజలను ఆపడం మీ వల్ల కాదు అని మాజీ మంత్రి అమర్ నాథ్ రెడ్డి అన్నారు లోకేష్ యువగలం పాదయాత్రలో భాగంగా ఆత్మకూర్ ముత్యాలమ్మ ఆలయం బస కేంద్రం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మాట విని పోలీసులు అతి ఉత్సాహం చూపిస్తున్నారని మేమేమైనా పబ్లిక్ ఆస్తులు ధ్వంసం చేసామా లేద డిజేర్లు పెట్టి ప్రచారం చేస్తున్నామా మేము నిజంగా డీజెర్లు పెట్టి ప్రచారం చేస్తే జగన్ మోహన్ రెడ్డి పూసలు కదలడం ఖాయమన్నారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా తెలుగుదేశం విజయాన్ని మీరు ఎవరు అడ్డుకోలేరని ఈ ప్రభుత్వంలో ఒక్కరోజు సమావేశానికి ఇన్ని పర్మిషన్లు తీసుకోవాలా మీరు పాదయాత్రను అడ్డుకో వాలని చూస్తే ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దొరబాబు రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించిన డీఎం పురం విద్యార్థి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర స్థాయి సాఫ్టబాల్ పోటీలో డీఎం పురం ఉన్నతపాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల హెచ్ఎం నమశ్శివాయ అన్నారు. బుధవారం రాష్ట్ర స్థాయి సాఫ్టబాల్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థి శశిరంను హెచ్ఎం పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ డీఎం పురం ఉన్నత పాఠశాల విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోను చక్కగా రాణిస్తూ పాఠశాల కీర్తిని రాష్ట్ర స్థాయిలో చాటుతున్నారని అన్నారు. ఈ నెల 4వ తేదీ నుంచి 6వ తేదీ వరకు పచ్చిమ గోదావరి జిల్లాలో పెదవేగి గ్రామంలో నిర్వహించిన అండర్ -14 విభాగానికి చెందిన సాఫ్టబాల్ పోటీల పచ్చిమ గోదావరి జిల్లా శిశిరం తన మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో మన పాఠశాల పేరు ప్రతిష్టలను నిలిపారని అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు శశిరం ను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని పిలుపు నిచ్చారు. అలాగే క్రీడల్లో విద్యార్థులకు మంచి తర్ఫీదు ఇచ్చి రాష్ట్ర స్థాయి క్రీడలో రాణించేలా చేసిన పీఈటీ తిరుమల రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

వైసీపీ రౌడీలను తరిమికొట్టండి

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్ర యువ నాయకులు బడుగు బలహీన వర్గాల నేత ప్రముఖ పారిశ్రామికవేత్త బి రామచంద్ర యాదవ్ తన నివాసంలో బుధవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని నడిమగడదేశికి చెందిన టిడిపి తెలుగు యువత నాయకుడు, అడ్వకేట్ నవీన్ కుమార్ యాదవ్ గడ్డివామిని బుధవారం తెల్లవారుజామున కొందరు దుండగులు, నీచులు నిప్పు పెట్టి దగ్ధం చేయడం బాధాకరమైన సంఘటన దీనిని పూర్తిగా ఖండిస్తున్నాను. తెలియజేశారు పుంగనూరు నియోజకవర్గ పరిస్థితి గమనిస్తే ప్రతి గ్రామానికి అధికార పార్టీ నేతలు ఇద్దరు ముగ్గురు నీచులను తయారుచేసి ఎదురు తిరిగే వారిపై దౌర్జన్యాలు, అకృత్యాలు, రౌడీయిజం, ఆస్తులు ధ్వంసం చేయడం లాంటి పాసవిక చర్యలకు పాల్పడం సిగ్గుచేటు. ఇంకా దిగజారి నవీన్ కుమార్ యాదవ్ పశు వులకు మేతకు నిల్వచేసిన గడ్డివాములను దగ్ధం చేసి నీచమైన పనులకు పాల్పడ్డారు. డిసెంబర్ 25వ తేదీ గడదేశిలో నవీన్ కుమార్ యాదవ్ స్థలంలో వైసిపి ఫ్లెక్సీలు పెట్టరాదని ప్రశ్నించినందుకు అతని ఇంటిపై వందల మంది వైసిపి మూకలు దాడికి పాల్పడం జరిగిందని తెలిపారు నవీన్ యాదవ్ గడ్డివామి దహనంపై పోలీసులు విచారించి ఈ ఘటనను ప్రోత్సహించిన వారు, నిప్పు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు పుంగనూరు నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలు దౌర్జన్యాలపై ప్రజలు ప్రతిపక్ష పార్టీలు ఏకమై పోరాటాలు చేయాలని పిలుపనివ్వడం జరిగింది ఎవరైనా మంత్రి పెద్దిరెడ్డి, వైసీపీ నాయకుల పేర్లు చెప్పి వికృత చేష్టలు చేస్తున్న వారిపై తిరగబడాలి. రౌడీయిజం దుశ్చర్యలకు పాల్పడిన వారిపై ఎదురు తిరిగి బట్టలు ఊడదీసి తరిమి కొట్టాలని, నీచమైన పనులు పునరావృతం కాకుండా బుద్ధి చెబితే, వారికి నేను అండగా నిలబడడం జరుగుతుందన్నారు మళ్లీ పుంగనూరు ప్రాంతం ప్రశాంతంగా ఉండే విధంగా మనమందరం ముందుకు వెళ్లాలని కోరారు.

గోవులను సంరక్షించాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: గోవులను సంరక్షించాలని గోదానం పరమ పవిత్రమని పులిచెర్ల మండలం బ్రాహ్మణ సేవా సంఘం కన్వీనర్ రాజశేఖర్ దీక్షితులు అన్నారు. పులిచెర్లలో బుధవారం కమ్మ పల్లెకు చెందిన చంగల్రాయ నాయుడు మాఘమాసం పురస్కరించుకొని గోదానం చేశారు. గోవుకు పూజలు చేసి తీపి పదార్థాలు, పండ్లు పెట్టారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ గోదానం చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ గోవుల సంరక్షణకు ముందుండాలని అన్నారు.

లోకేష్ బాబు కు చెరకు రైతులు వినతి

విశాలాంధ్ర - కార్వేటినగరం : గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రలో బుధవారం చిత్తూరు జిల్లా తెలుగు రైతు సంఘ అధ్యక్షులు ఎన్ నాగేశ్వర రాజు కలిసి చెరకును అందించారు. ఈ సందర్భంగా చెరకు రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. దీంతో నారా లోకేష్ బాబు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే చెరకు రైతుల సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతం చెరకు రైతులు లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని చెరకు రైతులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

పలమనేరు విశాలాంధ్ర : పట్టణ గ్రామీణ ప్రాంతాల ఉన్న నిరుపేద ప్రజలకు ఏదో విధంగా సహాయం చేయాలని ఉద్దేశంతో సేవా కార్యకర్త మధుమోహన్ ప్రజలకుఅన్నదానం చేపట్టారు. తిరుమల యాత్రకు దారి పొడవునా నడిచి వెళ్లే వారికి పండ్లు బిస్కెట్లు ఏదో విధంగా సహాయం చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలనే తపన తనలో ఉన్నదని తెలిపారు. ఇంకను ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడతానని ఆయన తెలిపారు.

కారు అదుపుతప్పి ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని రాజుపేట పంచాయతీ కి చెందిన కల్కి ఆశ్రమం వద్ద కారు అదుపుతప్పి చెట్టును ఢీకొని ఇద్దరు తీవ్ర గాయాలైన సంఘటన చోటుచేసుకుంది స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి బుధవారం సాయంత్రం కల్కి ఆశ్రమం ప్రధాన రహదారిలో రాజుపేట రోడ్డు నుంచి వస్తున్న కారు అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న తైలం చెట్టుకు ఢీకొంది ఈ ఘటనలో మణేంద్రం పంచాయతీ మొద్దుల వంక గ్రామానికి చెందిన దినేష్ 32, కృష్ణరాజపురం గ్రామానికి చెందిన అభి 28 ఇద్దరు కర్ణాటక సరిహద్దు రాజుపేట రోడ్డు నుంచి తమ పనులు ముగించుకొని రామకుప్పానికి తిరిగి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది దీంతో అభి కి ఎడమ చేయి విరిగింది క్షతగాత్రులను హుటా హుటిన కుప్పం పి ఈ ఎస్ ఆసుపత్రికి తరలించారు సంఘటన పై సమాచారం అందుకున్న ఎస్ ఐ కృష్ణయ్య తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

అగ్నికి ఆహుతి అయిన వరిగడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు:- మండలంలోని నడిమి గడిదేసి గ్రామానికి చెందిన ఎల్ వెంకటన్న కుమారుడు ముని రాజా గడ్డివామి బుధవారం తెల్లవారుజామున అగ్నికి ఆహుతి కావడం జరిగింది. సమాచారం తెలిసిన కుటుంబ సభ్యులు పుంగనూరు ఫైర్ ఆఫీసర్ కు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి వచ్చి మంటలు ఆర్పడం జరిగింది సుమారు 50 వేల రూపాయలు నష్టం వాటిలినట్లు ఫైర్ ఆఫీసర్ ఎం సుబ్బరాజు పేర్కొన్నారు బాధితులు మునిరాజు మాట్లాడుతూ గ్రామంలో స్వతహాగా మేము తెలుగుదేశం పార్టీకి చెందిన వాళ్ళం కావడం గత మూడు నెలలుగా వైసిపి శ్రేణులు పలుసార్లు మాపై ఘర్షణలకు రావడం జరిగిందని పుంగనూరు పోలీస్ స్టేషన్ లో కేసులు కూడా పెట్టడం జరిగిందన్నారు అందులో భాగంగానే కొంతమంది వైసీపీ శ్రేణులు కక్షపూరితంగా మా గడ్డివానికి నిప్పు పెట్టడం జరిగిందన్నారు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని నేరస్తులను పోలీసులు గుర్తించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

ప్రతి ఒక్కరూ సుకన్య సమృద్ధి ఖాతాలు ప్రారంభించాలి

పలమనేరు-విశాలాంధ్ర: స్థానిక తపాలా కార్యాలయంలో సుకన్య సమృద్ధి ఖాతాలు ప్రతి ఒక్కరూ చేసుకోవాలని పలమనేరు సబ్ డివిజన్ తపాలా ఇన్స్పెక్టర్ మదన్మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మణ్ సింగ్ వీధి లింగాయత్ వీధి బోయ వీధి ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రాలులో ఆడపిల్లలందరూ సుకన్య సమృద్ధి ఖాతాలు ప్రారంభించుకోవాలని తెలిపారు.అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా సుకన్య సమృద్ధి ఖాతాల కొరకు ప్రత్యేక డ్రైవ్ ను ఫిబ్రవరి 9,10 తేదీలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలందరూవారి వారి గ్రామాలలో ఉన్న పోస్ట్ ఆఫీస్ లలో సుకన్య అభివృద్ధి ఖాతాలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోసునంద,నాగభూషణం, తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

నవరత్నాలతో నవ శకానికి నాంది..

పంచాయతీ అభివృద్ధికి రూ.3.69 కోట్ల నిధులు

తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో నవశకానికి నాంది పలికారు.. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామ పంచాయతీలో ఎంపీపీ మోహిత్ రెడ్డి గడప గడపకు మహా పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపీపీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహా పాదయాత్ర ప్రారంభించారు. అంతకుముందు ఎంపీపీ మోహిత్ రెడ్డికి పార్టీ శ్రేణులు ఎంపీటీసీ శ్రీకాంత్, బడి వెంకటేష్ యాదవ్, మల్లారపు శ్రీరాములు, సుబ్రమణ్యం నాయుడు తదితరులు ఘన స్వాగతం పలికారు. గజమాలలు, దుశ్శాలువలతో సత్కరించారు. టపాకాయల మోత, పూల జల్లులతో పాటు అడుగడుగునా హారతులు పట్టి ఆహ్వానం పలికారు. అవ్వ, తాతలను ఆప్యాయంగా పలకరించారు. వారితో కూర్చుని ముచ్చటించారు. చైతన్యపురం, బ్యాంకు కాలనీ, రజకుల కాలనీ, నందమూరి కాలనీ, అరుణమ్మ కాలనీ, అరుదంతీపురం, గాంధీపురంలలో మహా పాదయాత్ర కొనసాగింది.. ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులకు చాక్లెట్ లు పంచిపెట్టారు.

అందరూ మెచ్చేలా సీఎం జగన్ పాలన..:

రాష్ట్ర ప్రజానీకం మెచ్చేలా సీఎం జగన్ పాలన కొనసాగిస్తున్నారని ఎంపీపీ మోహిత్ రెడ్డి కొనియాడారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కులం, మతం, వర్గం చూడటం లేదని స్పష్టం చేశారు. నవరత్నాలతో నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు వచ్చాయని తెలియజేశారు.పుదిపట్ల పంచాయతీలో ఇంటింటికీ వెళ్లిన ఎంపీపీ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా... మీకు ఎంత లబ్ధి చేకూరిందని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అమ్మఒడి, చేయూత, వైఎస్సార్ రైతు భరోసా, వసతి దీవెన, విద్యా దీవెన పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని వివిధ వర్గాల ప్రజలను ఆరా తీశారు. సంక్షేమ పథకాలు సకాలంలో సక్రమంగా అందుతున్నాయని ప్రజలు తెలియజేశారు. లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. ప్రజల నుంచి స్వీకరించిన వివిధ వినతులను పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. గడపగడపకు మహా పాదయాత్ర కార్యక్రమం పట్ల ప్రజలు చూపుతున్న ఆదరణకు ఎంపీపీ అభివాదం తెలియజేశారు. పంచాయతీ ప్రజలు ఎంపీపీకి గడప గడపన ఆత్మీయతను కనబరిచారు. సీఎం జగన్ అన్నను, ఎమ్మెల్యే చెవిరెడ్డి ని మీరు ఆశీర్వదించి ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

సంపూర్ణ మద్దతు..:

ఎంపీపీ మహా పాదయాత్రకు మాజీ ఎంపీపీ చిలమంద మునికృష్ణ, చిగురువాడ సర్పంచ్ ముచ్చేలి ప్రదీప్ రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు అవిలాల లోకనాథ రెడ్డి, అవిలాల సర్పంచ్ రమణ, లింగేశ్వర నగర్ సర్పంచ్ మునుగు కోటేశ్వర రావు, పార్టీ యువజన అధ్యక్షుడు సాయి రాయల్, మాజీ ఓబీసీ సెల్ జిల్లా వైస్ ఛైర్మెన్ తుంటి సుదాయాదవ్ విచ్చేసి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఎంపీపీతో పాటు గడప గడపకు పర్యటించారు. పుదిపట్ల పంచాయతీలో దాదాపు రూ.3.69 కోట్ల నిధులు వివిధ అభివృద్ధి పనులకు కేటాయించారు. ఇందులో 18 సిమెంట్ రోడ్లకు రూ.1.48 కోట్లు ఖర్చు చేయగా, భవన నిర్మాణాలకు రూ.72.60 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. ఇందులో కర్మక్రియల కేంద్రం, గ్రామ సచివాలయం భవన నిర్మాణాలు పురోగతిలో ఉండగా, యోగా ధ్యాన మందిరం, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ భవనాలు, తదితర భవన నిర్మాణాలు చేపట్టాల్సి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు పార్లపల్లి దామోదర్ రెడ్డి, పంచాయతీ నాయకులు గోపి, మహేంద్ర, మురళి, కోదండయ్య, దిలీప్, కృష్ణదాస్ ఇతర నాయకులు తదితరులు భాగస్వాములయ్యారు.

ఈనెల 19న తిరుమలలో అనంతాళ్వారు 969వ అవతారోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీవైష్ణవ భక్తులుగా ప్రసిద్ధికెక్కిన ఆళ్వారులలో ప్రముఖుడైన శ్రీ అనంతాళ్వారు 969వ అవతారోత్సవాన్ని ఫిబ్రవరి 19వ తేదీన తిరుమలలోని శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో టిటిడి ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అనంతాళ్వార్ బోధనలు, రచనలపై సదస్సు నిర్వహిస్తారు. 16 మంది పండితులు పాల్గొని ఉపన్యసించనున్నారు.సాధారణంగా అనంతళ్వారు జననం చైత్రమాసంలో తమిళనాడులో సంభవించినా తిరుమలలో ఆయన కాలుమోపిన దినాన్ని అవతారోత్సవంగా వారి వంశీకులు పరిగణిస్తున్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా స్థిరపడిన అనంతాళ్వారు వంశీయులు తిరుమలలోని పురశైవారి తోటలో (అనంతాళ్వారు తోట) కలసి ప్రత్యేక పూజలు, దివ్యప్రబంధ పాశుర పారాయణం, ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు నిర్వహిస్తారు.పురాణాల ప్రకారం శ్రీ అనంతాళ్వారు సాక్షాత్తు ఆదిశేషుని రూపంగా మరో శ్రీవైష్ణవ భక్తాగ్రేశ్వరుడు శ్రీరామానుజాచార్యులతో కలిసి అవిర్భవించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రామానుజాచార్యుని అభిమతానుసారమే శిష్యుడైన అనంతాళ్వారు తిరుమలకు వేంచేసి స్వామివారి పుష్ప కైంకర్యానికి శ్రీకారం చుట్టినట్లు పురాణ కథనాలు ఉన్నాయి. అందులో భాగంగానే ఒకనాడు అనంతాళ్వారు నిండు గర్భిణియైన తన భార్యతో కలిసి స్వామివారి ఆలయం చెంత ఒక పూలతోటను ఏర్పాటు చేస్తుండగా బాలుని రూపంలో సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి ప్రత్యక్షమయ్యాడు. తాను కాదన్నా తన భార్యకు పనులలో చేదోడువాదోడుగా ఉద్యానవన నిర్మాణంలో సహకరించాడన్న కోపంతో అనంతాళ్వారు ఆ బాలునిపై తన చేతిలో ఉన్న గునపాన్ని విసిరాడు. మరునాడు స్వామివారి మూలవిరాట్టు చుబుకం నుండి రక్తస్రావం చూసి తాను చేసిన పొరపాటుకు పశ్చాత్తాపం చెందాడు. వెంటనే స్వామివారి గాయానికి కర్పూరపు ముద్దను అంటించి తన అపారభక్తిని చాటుకున్నాడు. తద్వారా శ్రీవేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రుడయ్యాడు.నేటికీ స్వామివారి చుబుకానికి కర్పూరాన్ని అంటించడం అనంతాళ్వారు దివ్యగాథను స్ఫురింపచేస్తుంది. అదే విధంగా నేటికీ మహాద్వారం చెంత అనంతాళ్వారు స్వామివారిపై విసిరిన గునపం కూడా భక్తులకు దర్శనమిస్తోంది.

20నుంచి 'మా నమ్మకం నువ్వే జగన్'

-ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: వైసీపీ అధిష్ఠానం ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీ నుంచి 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. తొట్టంబేడు మండలం సింగమాలలో గల ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో బుధవారం సచివాలయం గ్రామ వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదనరెడ్డి మాట్లాడుతూ... గ్రామ వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు ఈ నెల 20వ తేదీ నుంచి ఇంటింటికీ వెళ్ళి జగన్ ప్రభుత్వం ప్రజా మద్దతు సేకరించి స్లిప్ లను అందచేసి వారి అభిప్రాయాలను తెలుసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎంత మేర చేరాయో తెలుసు కోవచ్చన్నారు. అదేవిధంగా టీడీపీ ప్రభుత్వానికి... వైసీపీ ప్రభుత్వానికి మధ్య పాలన వ్యత్యాసం తెలుస్తుందన్నారు. ఇక ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఇన్ ఛార్జి బియ్యపు పవిత్రారెడ్డి మాట్లాడుతూ... తొట్టంబేడు మండలం ఒకపుడు తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేదని... అయితే జగన్ పథకాలతో ఈ మండలం బియ్యపు మధుకు అడ్డాగా మారిందన్నారు. రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తొట్టంబేడు మండలం నుంచి వచ్చేలా చేస్తామన్నారు. తొట్టంబేడు మండలం రింగ్ రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్ ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశామని ఆమె చెప్పారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సాయం కావాలన్నా తమ కుటుంబం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జేసీఎస్ ఇంఛార్జి భక్తవత్సలం, చంద్రయ్యనాయుడు, శ్రీరాములురెడ్డి, చంద్రయ్య యాదవ్, కొన్నలి రమేష్, గురవా రెడ్డి, చింత రాజేంద్ర, జీ.వి నాయుడు, సుబ్రమణ్యం యాదవ్, ప్రేమ్, నరసింహనాయుడు, ప్రకాష్, ఓంకార్, పెరుమాళ్, సుబ్రమణ్యం నాయుడు, వెంకీ, కో-ఆప్షన్ సభ్యులు ప్రేమ్ కుమార్, భాస్కరరెడ్డి, సుబ్బయ్య, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో టీటీడీ విద్యాసంస్థలు : జేఈవో సదా భార్గవి

- ఘనంగా శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల 30వ వార్షికోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి : సామాజిక బాధ్యతగా పెద్ద ఎత్తున విద్యా సంస్థలను నిర్వహించడం టీటీడీ కే సాధ్యమైందని జేఈవో శ్రీమతి సదా భార్గవి అన్నారు . టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఈఓ ఎవి.ధర్మారెడ్డి పర్యవేక్షణ, అధ్యాపకులు, సిబ్బంది సమష్టి కృషితో విద్యాసంస్థలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని ఆమె తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల 30వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ , తిరుపతిలో దాదాపు 100 ఎకరాల స్థలంలో పీజీ, డిగ్రీ, ఇంటర్మీడియట్ పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటుకు కృషిచేసిన డాక్టర్ రాజేశ్వరిమూర్తి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. అదేవిధంగా శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు విభాగాధిపతి శ్రీమతి ప్రేమావతి కళాశాలల అభివృద్ధికి నిరంతరం సూచనలు సలహాలు అందిస్తున్నారని ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులు తెలిసీ తెలియని వయసులో ఇంటర్మీడియట్ లోకి అడుగుపెడతారన్నారు. ఈ దశలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తగిన విధంగా తోడ్పాటును అందిస్తే వారు ఉన్నత దశకు చేరుకోగలరని చెప్పారు. చదువు కేవలం ఉద్యోగం కోసమే కాదని, పరిపూర్ణమైన మనిషిగా తయారు కావడానికి విద్యను అభ్యసించాలని అన్నారు. ఒత్తిడి కారణంగా ఆత్మహత్యల వైపు వెళ్లకుండా, విద్యపై ఇష్టాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతులు పెంచడంతోపాటు మరింత నాణ్యమైన విద్యాబోధన జరుగుతోందని ఆమె చెప్పారు . తద్వారా కళాశాలలకు న్యాక్, ఎన్.బి.ఎ.గుర్తింపు లభిస్తున్నాయని తెలిపారు. క్రమశిక్షణ, అంకితభావం, ప్రణాళికాబద్ధంగా చదివితే ఎవరైనా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చన్నారు.ప్రతి ఒక్కరూ ధర్మాన్ని ఆచరించాలని, సనాతన హైందవ ధర్మ పరిరక్షణకు పాటుపడాలని జేఈవో కోరారు. ఇంజినీరింగ్, మెడికల్, సిఏ తదితర పోటీ పరీక్షల్లో విద్యార్థినులు విజయం సాధిస్తే, ఆ కోర్సులు చదివేందుకు అయ్యే ఖర్చును టీటీడీ భరిస్తుందని ఈ సందర్భంగా సదా భార్గవి వెల్లడించారు.అనంతరం పలు అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ఆమె ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ముందుగా కళాశాలలోని శ్రీవారి విగ్రహానికి జేఈవో పూజలు నిర్వహించారు. కళాశాల ప్రగతి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిజిటల్ క్లాస్ రూమ్ ను ఆమె ప్రారంభించారు. ఆ తర్వాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను చక్కగా ప్రదర్శించారు.ఆకట్టుకున్న ఆర్ట్ ఎగ్జిబిషన్తిరుపతికి చెందిన ప్రముఖ చిత్రకారిణి శ్రీమతి బి.కిరణ్ కుమారి రూపొందించిన చిత్రాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ జేఈవో ప్రారంభించారు. ఎగ్జిబిషన్ లోని గ్యాలరీలను సందర్శించి చాలా బాగున్నాయని చిత్రకారిణిని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఇఓ డా. భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.భువనేశ్వరి దేవి, పద్మావతి డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా. మహదేవమ్మ , పద్మావతి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.అశుంత, స్టూడెంట్ లీడర్ కుమారి శైలా భాను, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్లో మెరుగైన ర్యాంక్ సాధించాలి : కమిషనర్ అనుపమ అంజలి

విశాలాంధ్ర - తిరుపతి: స్వచ్ఛ సర్వేక్షన్లో భాగంగ తిరుపతి నగరం గతం కన్నా మెరుగైన ర్యాంక్ సాధించాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో కమిషనర్ అనుపమ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్లో గత సంవత్సరం మొదటి ర్యాంక్, చెత్తరహిత నగరాల్లో ఫైవ్ స్టార్ ర్యాంక్, మురుగునీటి శుద్ధి విషయంలో సౌత్ ఇండియాలో మొదటి ర్యాంక్ సాధించిన విషయాలను అధికారులతో ప్రస్తావిస్తూ ఈ సంవత్సరం కూడా ప్రజలు, సిబ్బంది సహకారంతో మెరుగైన ర్యాంక్లు సాధించేందుకు కృషి చేయాలన్నారు. నగరంలో వున్నటువంటి 51 టాయిలెట్లను పరిశుభ్రంగా వుంచేలా డిఈలు భాధ్యతలు తీసుకోవాలన్నారు. మహిళల కోసం పింక్ టాయిలెట్ ఏర్పాటుకు కావల్సిన అన్ని చర్యలు తీసుకోని ఏర్పాటు చేయాలన్నారు. మురుకినీరును శుద్ధి చేసే ప్లాంట్ స్థితి గతులను పరిశీలించి శుద్ధి చేసిన నీటిని వ్యవసాయానికి మల్లించడంతో బాటు డిమాండ్ మేరకు పరిశ్రమలకు అందించాలన్నారు. నగరంలోని ఇండ్ల నుండి తడి పొడి చెత్తలను వేరు వేరుగా సేకరించి ఎరువులు తయారి కేంద్రానికి తరలించాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వారి నుండి సూచనలు స్వీకరించి స్వచ్ఛ సర్వేక్షన్లో ర్యాంక్ సాధించేందుకు భాగస్వామ్యం చేయాలని కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు వెంకట్రామి రెడ్డి, చంద్రశేఖర్, డిఈలు విజయకుమార్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, సంజీవ్ కుమార్, మహేష్, గోమతి, దేవిక, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు బాలసుబ్రహ్మణ్యం, షణ్ముగం, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచెయ్య, మస్తాన్ పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చండి -చదువుతోనే బంగారు భవిత

- ప్రగతి కోఆర్డినేటర్ తులసీరాం రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పిల్లలు చదువుకుంటేనే బంగారు భవిత ఉంటుందని, కావున ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, చదివించాలని ప్రగతి కోఆర్డినేటర్ తులసీరాం రెడ్డి తెలిపారు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ, తిరుపతి వారి ఆధ్వర్యంలో రేణిగుంట మండలంలోని పలు గ్రామాలలో నాగేశ్వర రావు కళాబృందంచే అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతి కోఆర్డినేటర్ తులసీరాం రెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే దేశం గాని, కుటుంబంగాని అభివృద్ధి చెందుతుంది. అభివృద్ధికి మూలధనం మానవ వనరులే! కాని ఈ అభివృద్ధిలో కీలకమైన పిల్లలు బడిలో ఉండవలసిన వయస్సులో బడి బయట ఉండి ఎందరో ఏదో ఒక పనిలో మగ్గుచున్నారు. అటువంటి వారికి బాల్యం నరక ప్రాయంగా ఉన్నది. వివిధ కారణాలతో బడి బయట ఉన్న పిల్లలను బడులలో చేర్పించడం మన సామాజిక భాధ్యత. 18 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న బాలలు అందరూ చదువుతోపాటు, ఆడుతూ, పాడుతూ ఆహ్లాదకర వాతావరణముతో బాలల హక్కులు సంతోషంగా పొందాలన్నారు. ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ, విద్యాశాఖ, కార్మిక శాఖచ ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో గత 16 సంవత్సరములుగా బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్చడం, బాల్య వివాహాలను ఆపిన పిల్లలను, పని నుండి తప్పించిన బాల కార్మిక పిల్లలను బడిలో చేర్పించడం జరుగుచున్నదన్నారు. బాలల హక్కులు భంగం కలగకుండా చూసే భాధ్యత మన అందరిది అని కోరారు. ప్రగతి మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ బాలలకు నాణ్యమైన విద్యను అందిచడానికి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా నాడు నేడు కార్యక్రమం ద్వారా మౌలిక వసతులు కల్పించబడిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నమోదు, నిలకడ పెంచడానికి పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం (జగనన్న గోరుముద్ద), అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన తదితర పథకాల ద్వారా బడిలో ఉన్న పిల్లలకు సౌకర్యాలు అందించడం జరుగుచున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కమ్యూనిటి కార్యకర్త రెడ్డిలక్ష్మీ, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.83కోట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.1,83,29,810లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి కేవీ సాగర్ బాబు పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు బంగారం 108.7గ్రాములు,వెండి 549.475 కిలోలు, విదేశీ నగదు 138 నోట్లు వచ్చాయి. గత నెల 4వ తేదీ నుంచి 35 రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి బొల్లినేని దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రముఖ సంఘ సేవకులు, శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి మాజీ సర్పంచ్, స్వతంత్ర అభ్యర్థిగా శాసనసభ బరిలో నిలవనున్న బొల్లినేని జగన్నాథంనాయుడు ఆలయాల అభివృద్ధి కోసం సాయం చేస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. తాజాగా బుధవారం ఆయన శ్రీకాళహస్తి మండలం ఎర్రగుడిపాడులో నిర్మిస్తున్న పాండురంగస్వామి ఆలయానికి రూ.లక్ష నగదు, వంద బస్తాల సిమెంటు ఆ గ్రామస్థులకు అందజేశారు. దీంతో ఆ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా బొల్లినేని జగన్నాథంనాయుడు దాతృత్వాన్ని కొనియాడారు. భవిష్యత్తులో ఆయనకు అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఇక ఈయన శ్రీకాళహస్తి మండలం ఉడమలపాడు, సుబ్బానాయుడుకండ్రిగ, తొండమనాడు, ఏర్పేడు మండలం పంగూరు గ్రామాల పరిధిలో నిర్మిస్తున్న ఆలయాలకు కూడా ఆర్థిక సాయం చేశారు. అదేవిధంగా సిమెంటు, స్టీలు అందజేశారు. బొల్లిననేని జగన్నాథం నాయుడు ఆలయాల నిర్మాణానికి తన వంతు సాయం అందచేస్తూ ప్రజల అభిమానం చూరగొంటున్నారు. ఆయన దాన గుణంను అందరూ మెచ్చుకుంటున్నారు.

శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా

కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి ఆలయంలో బుధవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయంలో ఫిబ్రవరి 11 నుండి 20వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ఇందులో భాగంగా ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం మొత్తాన్ని, పూజా సామగ్రిని శుద్ధిచేసి సుగంధ ద్రవ్యాలతో ప్రోక్షణం చేశారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి మధ్యాహ్నం 2.30 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ దేవేంద్ర బాబు, ఏఈఓ పార్థ సారధి , సూపరింటెండెంట్ భూపతి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో...

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగా కాలనీ నందు గల ప్రభుత్వ మహిళా డిగ్రీ, పి.జీ కళాశాలలో బి.కాం, ఎం.కాం విద్యార్థులలకు విద్యా బోధన చేయుటకు గాను అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా బోధనకు అర్హతగా ఎం. కాం లో 55 శాతంతో ఉత్తీర్ణత ఉండి, నెట్ లేదా సెట్, పిహెచ్ డి చేసే అభ్యర్థులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడుతుందన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే డెమో కు తమ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాజశేఖర్ తెలిపారు. ఇతర వివరాలకై 91 94419 64145 నెంబరును సంప్రదించవచ్చునని చెప్పారు.

నగదు బహుమతి అందజేత

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : కేరళలో ఈనెల 3 నుంచి 5 వరకు జరిగిన 2వ ఉమెన్ సౌత్ జోన్ ఖేలో ఇండియా జూడో ఛాంపియన్షిప్ జూనియర్ -78 కేజీల విభాగంలో తిరుపతి క్రీడాకారిణి బి.కె. లావణ్య బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈనెల 11 నుంచి భోపాల్లో జరిగే జాతీయ జూడో ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది. దీంతో జిల్లా జూడో సంఘం గౌరవాధ్యక్షుడురాజేష్,ఉపాధ్యక్షుడుభానుప్రకాష్ రెడ్డి రూ.5 వేల నగదు ఇచ్చి కోచ్ గోపిని అభినందించారు.

పగలు టిడిపి రాత్రి వైసీపీతో సంబంధాలు ఉన్న వారికే పార్టీ బాధ్యతలా?

టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రోశయ్య.

విశాలాంధ్ర- సత్యవేడు: పగలు టిడిపి,రాత్రి వైసీపీతో సంబంధాలు ఉన్నవారికి పార్టీ బాధ్యతలు అప్పగిస్తే రానున్న ఎన్నికల్లో గెలుపు దేవుడి ఎరుగే గాని పార్టీ పరిస్థితి అధ్వానంగా మారే పరిస్థితులు ఉన్నట్టు టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రోశయ్య ఆందోళన వ్యక్తం చేశారు.బుధవారం సత్యవేడు బేరి శెట్టి కళ్యాణ మండపంలో టిడిపి నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాచర్ల రోశయ్య మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే వారికి టికెట్టు కేటాయించాలన్నారు.ఇంచార్జ్ విషయంలో మూడు నెలల తిరగ ముందే మళ్లీ మార్చడం దేనికి సంకేతకమని ఆయన ప్రశ్నించారు.ఇంచార్జి బాధ్యతలు తీసుకున్న మాజీ ఎమ్మెల్యే హేమలత కనీసం అసంతృప్తితో ఉన్న పార్టీ నేతలతో మాట్లాడి సమన్వయం చేసుకోలేక పోయింది అన్నారు.సమర్థవంతమైన నాయకత్వాన్ని ఇక్కడ తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అందువల్ల టిడిపి ఇంచార్జి విషయంలో అధిష్టానం మరోసారి పునః పరిశీలించాలని ఆయన కోరారు. స్థానిక ఎన్నికల్లో ఎంపీపీగా నిలబడి ఎలక్షన్ను కంటస్ట్ చేయలేక,జడ్పిటిసి అభ్యర్థిగా నిలబడిన తనకు డబ్బులు తీసుకురమ్మని వేధించిన వ్యక్తి పార్టీకి ఎలా పని చేస్తాడని ప్రశ్నించారు.పట్టుమని వందమంది కార్యకర్తల పేర్లు కూడా సరిగ్గా చెప్పలేని స్థితిలో ఉన్న హేమలత,హెలెన్లకు ఇంచార్జ్ పదవులు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు.కొత్త వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.నాగలాపురం మండలం టిడిపి మాజీ అధ్యక్షుడు భాస్కర్ శెట్టి మాట్లాడుతూ కొత్త ఇన్చార్జి ఎక్కడ ఉంటారో, ఎక్కడ వస్తారో ఎవరికి తెలియదు అన్నారు. 2019 ఓటమి అనంతరం మూడున్నర సంవత్సరాల పాటు కష్టకాలంలో పార్టీకి సేవలందించి, నియోజకవర్గంలో పార్టీని నిలబెట్టా మన్నారు. నారాయణవనం మండలం మాజీ ఎంపీపీ గోవింద స్వామి మాట్లాడుతూ 2009 లో టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన హేమలత అప్పట్లో కాంగ్రెస్ నాయకులకు దగ్గరగా ఉంటూ టిడిపి నాయకులకు అందు బాటులో లేక పోయారని విమర్శించారు.కేవీబీపురం మాజీ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా నియోజకవర్గంలో అడుగుపెట్టని మాజీ మంత్రులు,పార్టీ జిల్లా పెద్దలు తమ దళిత నియోజకవర్గంలో తిరగడమేమిటని ప్రశ్నించారు. పిచ్చాటూరు మాజీ ఎంపీపీ రాజు మాట్లాడుతూ రెండు నెలల్లో ఇద్దరు ఇన్చార్జిలను మార్చడం పార్టీలో కార్యకర్తలను ఆవేదన కలిగిస్తుందన్నారు.ప్రస్తుతం ఇన్చార్జిగా ప్రకటించిన హేమలత కుమార్తె హెలెన్ కు తెలుగు మాట్లాడటం రాదని,ఈమెకు ఇంచార్జి బాధ్యతలు ఎలా అప్పగించారు అర్థం కావడం లేదు అన్నారు .మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సుందరామరెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడిన కార్యకర్తల మనోభావాలను గుర్తించకుండా అధిష్టానం నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదన్నారు. పార్టీ కార్యక్రమాలకు పట్టుమని 20 మంది కార్యకర్తలను సైతం సమీకరించలేని నాయకత్వంలో పార్టీ మనుగడ ఎలా సాధిస్తుంది ప్రశ్నించారు.భవిష్యత్తులో వైసిపి పై పోరాడాలంటే నియోజకవర్గంలో సమర్థవంతమైన నాయకత్వం అవసరం అన్నారు.ఈ విషయాన్ని అధిష్టానం గుర్తించి సమర్థవంతమైన వ్యక్తిని అభ్యర్థిగా ఇక్కడ నియమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు యా చంద్ర నాయుడు,ప్రసాద్ రాజు,లోకయ్య రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు,రాదయ్య,హేమభూషణం, పృథ్వీ, కోనయ్య పాల్గొన్నారు.

నారా లోకేష్‌ది నకిలీ యాత్ర' - పథకాలు చూసి జగన్‌కు ఓట్లు

-ఎమ్మెల్యే బియ్యపు మధు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన 'యువగళం' పాదయాత్ర ఓ నకిలీదని... మధ్యలోనే పాదయాత్రను ఆపేసి ఆ నెపాన్ని జగన్ పై తోసేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వైసీపీ క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదనరెడ్డి మాట్లాడుతూ... నారా లోకేష్ గతంలో నకిలీ మంత్రిగా పని చేశారని... నేడు నకిలీ పాదయాత్ర ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ హేళన చేశారు. నకిలీ లోకేష్, ప్యాకేజీ పవన్ కళ్యాణ్ కలిసి ఎన్ని కుట్రలు చేసినా జగన్ ను ఓడించ లేరన్నారు. జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు వైసీపీని ఆశీర్వదిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు చూసి దేశంతో పాటు ప్రపంచం కూడా నివ్వెరపోతోందన్నారు. పథకాల ఫలాలను నేరుగా లబ్దిదారులకే అందేలా చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంటూ కొనియాడారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పథకాలన్నీ రాజకీయ నాయకుల జేబుల్లోకి వెళ్లాయన్నారు. నీరు-చెట్టు పథకంలో జరిగిన భారీ అవినీతే ఇందుకు తార్కాణమని ఉదహరించారు. ప్రభుత్వ బడుల్లో సైతం కార్పొరేట్ విద్య అందాలనే లక్ష్యంతో జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అగ్రరాజ్యం అమెరికాను ఆదర్శంగా తీసుకొని నాడు-నేడు ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖల్ని మార్చేసిన ఘనత జగన్ కు దక్కుతుందన్నారు. నాడు-నేడు కింద ఇప్పటి వరకు జగన్ సర్కార్ రూ.38 వేల కోట్లు ఖర్చు పెట్టిందని వివరించారు. శ్రీకాళహస్తిలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటివరకు, ఈ మూడేళ్ల కాలంలో రూ.1,300 కోట్లు ఖర్చు చేసిన ఘనత జగనన్న సహకారంతో తనకే దక్కడం గర్వంగా ఉందన్నారు. మూడుసార్లు మంత్రిగా, ఐదు పర్యాయాలు ఎమ్మెల్యే అని చెప్పుకుంటున్న బొజ్జల కుటుంబం అభివృద్ధిపై ప్రజల్లోకి లెక్కలతో రావాలని సవాల్ విసిరారు. జగన్ బాబాయ్ వివేక హత్య కేసును చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని... ఇదంతా బాబు కుట్రని అభివర్ణించారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చంద్రబాబు నాయుడు వదిలిన బాణమని... తిన్నింటి వాసాలను లెక్కించేవారని ప్రజలకు క్షమించరన్నారు. శ్రీకాళహస్తిలో కూడా కొంతమంది వైసీపీ నేతలు టీడీపీలో చేరడాన్ని ప్రస్తావిస్తూ 'పాత నీరు పోతూ ఉంటే కొత్తనీరు వస్తూ ఉంటుందంటూ' ఉదహరించారు.

రెండు ప్రాంతాల్లో 38ఎర్రచందనం దుంగలు స్వాధీనం

విశాలాంధ్ర - రేణిగుంట: రైల్వే కోడూరు మండలాలలో జరిగిన కూంబింగ్ ఆపరేషన్లలో టాస్క్ ఫోర్సు టీమ్ లు 38 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నాయి. కర్నూలు రేంజి డీఐజి సెంథిల్ కుమార్ అధ్వర్యంలో టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాలతో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డిలకు చెందిన రెండు టీమ్‌లు మంగళవారం నుంచి కూంబింగ్ చేపట్టాయి. ఆర్ఎస్ఐ వై.విశ్వ నాథ్ కు చెందిన టీమ్ రేణిగుంట మండలం కృష్ణాపురం ఫారెస్ట్ బీట్ పరిధిలో కూంబింగ్ చేపట్టింది. బుధవారం తెల్లవారుజామున శేషాలచంలోని చీకిగుట్ట వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతూ కనిపిం చారు. వీరిని సమీపించే లోపు టాస్క్ ఫోర్సు సిబ్బందిని గమనించి దుంగలను పడేసి చీకట్లో కలసి పోయారు. ఆ ప్రాంతంలో 22ఎర్రచందనం దుంగలు లభించాయి. ఆర్ఎస్ఐ టీ.విష్ణు వర్ధన్ కుమార్ టీమ్ రైల్వే కోడూరు మండలం బాలపల్లి సెక్షన్ వద్ద కూంబింగ్ చేపట్టింది. సిద్దిలేటి కోన కంగిమడుగు వద్ద ఎర్రదుంగలను మోసుకుని వస్తున్న సిబ్బంది కనుగొన్నారు. వారి వైపు టార్చి లైట్లు వేయడంతో, కొండకు ఎత్తులో ఉన్న స్మగ్లర్లు దుంగలను పడేసి పారిపో యారు. టాస్క్ ఫోర్సు సిబ్బంది మిట్టమీదకు చేరుకునే లోపు దుంగలు మాత్రమే కనిపించాయి. అక్కడ 16దుంగలు లభ్యమయ్యాయి. రెండు సంఘటనల్లోనూ దుంగలను స్వాధీనం చేసుకుని, స్మగ్లర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో స్వాధీనం చేయగా, సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ మోహన్ నాయక్ లు దర్యాప్తు చేస్తున్నారు. కూంబింగ్ ఆపరేషన్లలో పాల్గొన్న సిబ్బందిని ఎస్పీ చక్రవర్తి అభినందించారు.

ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర సెక్రటరీగా ఎం.చెంచులయ్య

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు ఆర్టీసీ డిపోలో కండక్టర్గా పని చేస్తున్న ఎం. చెంచులయ్య ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర సెక్రటరీగా ఎన్నిక య్యారు.ఇటీవల విజయవాడలో జరిగిన ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ కార్యవర్గ సమావేశంలో చెంచులయ్యను రాష్ట్ర సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది.ఈ మేరకు ఆర్టీసీ రాష్ట్ర మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాసరావు నియామక పత్రాన్ని పంపినట్టు కొత్తగా ఎన్నికైన రాష్ట్ర సెక్రటరీ చెంచలయ్య చెప్పారు.సత్యవేదు ఆర్టీసీ డిపోలో కండక్టర్గా పనిచేస్తున్న చెంచులయ్య రాష్ట్ర సెక్రటరీగా ఎన్ని కావడం ఇది రెండోసారి.గతంలోనూ మూడేళ్ల పాటు చెంచులయ్య నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర సెక్రటరీగా పనిచేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రెటరీ చెంచులయ్య మాట్లాడుతూ ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.దీంతోపాటు కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు.

సురుటుపల్లి ఆలయ ప్రత్యేక ఆహ్వానితులుగా బాల్రెడ్డి రాధాకృష్ణారెడ్డి

విశాలాంధ్ర- సత్యవేదు:సత్యవేదు నియోజవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా విరాజిలుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయ ప్రత్యేక ఆహ్వానితులుగా బాల్రెడ్డి రాధాకృష్ణారెడ్డి నియమితుల య్యారు.ఈ మేరకు మంగళవారం సాయంత్రం రాష్ట్ర దేవాదాయ శాఖ ధార్మిక పరిషత్ సెక్రటరీ హరిజవహర్లాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నియో జవర్గ పరిధిలోని కేవిబి పురం మండలానికి చెందిన బాల్రెడ్డి రాధాకృష్ణారెడ్డి పల్లికొం డేశ్వర స్వామి ఆలయ ప్రత్యేక ఆహ్వానితులుగా రెండోసారి నియమితుల య్యారు. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులు,స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సహకారం పుష్కలంగా ఉండడంతో బాల్రెడ్డి రాధాకృ ష్ణారె డ్డికి ప్రత్యేక ఆహ్వానితులుగా అవకాశం రావడంతో శ్రీ పల్లి కొండేశ్వర స్వామి వారికి సేవా చేసే భాగ్యం వరించింది.కాగా ఫిబ్రవరి 9వ తేదీ గురువారం ఆలయంలో ప్ర త్యేక ఆహ్వానితులుగా బాల్రెడ్డి రాధాకృష్ణారెడ్డి పదవి ప్రమాణం చేయను న్నారు.ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన బాల్రెడ్డి రాధాకృష్ణారెడ్డి మాట్లా డుతూ సురుటుపల్లి ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామ న్నారు.ధర్మకర్తలమండలిసహకారంతోఆలయఅభివృద్ధిపై దృష్టి సారిస్తామన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

..వాహనానికి సంబంధించిన పత్రాలు అందుబాటులో పెట్టుకోవాలి

.. ఎస్సై విజయ్ కుమార్ నాయక్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : పట్టణంలో వాహనాల తనిఖీలు నిరంతరం జరుగుతూ ఉంటా యని ట్రాఫిక్ నిబంధనలు పా టించాలని అలాగే వాహనా లకు సంబంధించిన పత్రాలు అందు బాటులో ఉంచుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ కుమార్ నాయక్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్లో సరైన పత్రాలు లేకుం డా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న యువకులకు అవగాహన కల్పిం చారు. వాహ నాలు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు పాటిం చాలనికోరారు. ఈకార్య క్రమం లోఆయనతోపాటుట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

అద్దె చెల్లించని గదులు ఖాళీ చేయించండి

- అంజూరు తారక శ్రీనివాసులు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ముక్కంటి ఆలయ పరిధిలో అద్దె చెల్లించకుండా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉన్న గదులను వెంటనే ఖాళీ చేయించాలని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆదేశించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఆలయానికి చెందిన అద్దె గదులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో కొందరు అద్దె చెల్లించకుండా ఆలయ గదులను తమ ఆధీనంలో ఉంచుకున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ... ముక్కంటి ఆలయ పరిధిలో మొత్తం 64 గదులు ఉన్నాయన్నారు. వీటిలో కొంతమంది 18 గదులను తమ ఆధీనంలో ఉంచుకుని రెండేళ్లుగా అద్దె చెల్లించడం లేదన్నారు. వీరి కారణంగా ఆలయం ఆదాయం కోల్పో వలసి వస్తోందన్నారు. అద్దె చెల్లించకుండా కొంతమంది తమ ఆధీనంలో ఉంచుకున్న 18 గదులను వెంటనే ఖాళీ చేయించాలని అధికా రులను ఆదేశించారు. అద్దె చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, ప్రత్యేక ఆహ్వానితులు జూలకంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన పాలకమండలి



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయవలసిందిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ ఆహ్వానించారు. శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలకు శాసనసభ్యులు బియ్యపు మసూదన్ రెడ్డిని శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులతో కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డితో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడం పై పాలక మండలి చర్చించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని శ్రీకాళహస్తీశ్వర పాలక మండలి చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు, పాలక మండలి సభ్యులు ఘనంగా సత్కరించారు. సమిష్టి సహకారంతో ఎన్నడూ లేని విధంగా బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పని చేద్దామని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ధర్మకర్తల మండ లికి, ఆలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికా రులు ఏఈఓ సతీష్ మాలిక్, ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న , రమప్రభ, కొండూరు సునీత, లక్ష్మి ,ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు, పాలమంగనీల, శ్రీదేవి,దేవస్థానం పిఆర్ఓ సిబ్బంది రాజశేఖర్, జూని యర్ అసిస్టెంట్ వెంకటస్వామి, వైయస్సార్ సిపి నాయకులు కొండూరు నంద, పీఎంచంద్ర,భాస్కర్ముదిరాజ్,బాలాగౌడ్, సునీల్, తేజ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలు

- ఏప్రిల్ 5న స్వామివారి కల్యాణం

- ముఖ్యమంత్రి చే పట్టు వస్త్రాల సమర్పణ : టీటీడీ జేఈవో వీరబ్రహ్మం

విశాలాంధ్ర -తిరుపతి : వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 30వ తేదీ నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టీటీడీ జేఈవో వీరబ్రహ్మం చెప్పారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై బుధవారం ఆయన అధికారులతో కలసి క్షేత్రస్థాయిపరిశీలన, సమీక్ష జరిపారు. అనంతరం జేఈవో మీడి యాతో మాట్లాడారు. మార్చి 30వ తేదీ సాయంత్రం అంకురార్పణతో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీ శ్రీ కోదండరాముడి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహి స్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరవున ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో ఇప్పటికే సమీక్ష జరిపి అనేక సూచనలు చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు, స్వామివారి కల్యాణానికి హాజరయ్యే భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నా మని ఆయన తెలిపారు. నెలరోజుల ముందు నుంచే టీటీడీ ఈ పనులను ప్రారంభించిందని వీరబ్రహ్మం తెలిపారు. కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన గ్యాలరీలు, వాటిలోకి భక్తులను అనుమతించాల్సిన విధానం, భక్తులకు తాగునీరు, అన్నప్ర సాదాల పంపిణీ ఏర్పాట్లపై సమీక్ష జరిపామన్నారు. గ్యాలరీల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తు న్నామని చెప్పారు. కల్యాణ వేదిక అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తులను ఆకట్టుకునేలా నిర్వహిస్తామన్నారు. కల్యాణానికి హాజరయ్యే భక్తులందరికీ ముత్యాల తలంబ్రాలు అందేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి రెండు వారాల్లో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు విద్యుత్ విభాగం ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఆలయ డిప్యూటీ ఈవో నటేష్ బాబు, డిప్యూటీ ఈవోలు గుణభూషణ్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, ఈ ఈ సుమతి, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్, డిఎఫ్ఓ శ్రీనివాస్, గార్డెన్ సూపరిం టెండెంట్ శ్రీనివాస్, ఎలక్ట్రికల్ డిఈ చంద్రశేఖర్, ప్రచురణల విభాగం ప్రత్యేకాధికారి రామరాజు పాల్గొన్నారు.అంతకు ముందు జేఈవో వీరబ్రహ్మం రాజంపేట లోని 108 అడుగుల తాళ్ళపాక అన్నమాచార్య విగ్రహం ఆవరణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

మామిడి సాగులో సేంద్రియ విధానాన్ని పాటించాలి

- మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేదు: మామిడి సాగులో ఉద్యానవన శాఖ శాస్త్రవేత్తల సలహాలు అనుసరించి సేంద్రీయ విధానాన్ని పాటించాలని సత్యవేదు మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి కోరారు.బుధవారం మండల పరిధిలోని మధనంబేడు రైతు భరోసా కేంద్రంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడి పంట్ల సాగుపై రైతులకు అవగాహన శిక్షణ జరిగింది.ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సత్యవేదు ప్రాంతంలో అధికంగా మామిడి సాగవుతున్నట్టు చెప్పారు.ఈ నేపథ్యంలో మామిడి రైతులకు సబ్సిడీ ధరలపై అవసరమైన పనిముట్లు,యాంత్రిక పరికరాలను అందించాలన్నారు. అలాగే ప్రభుత్వం ఉద్యానవన పంటల సాగులో అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులకు అందేటట్టు ఉద్యానవన శాఖ అధికారులు చూడాలన్నారు.తిరుపతి కృషి విజ్ఞాన ఉద్యానవన శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ వర్షాలు అధికమైన పక్షంలో మామిడిలో పూతరావడం ఆలస్యం అవుతుంది అన్నారు.ఒకవేళ వర్షాలు పడ్డప్పుడు పూత దశకు ముందే దుక్కి దున్నాలన్నారు. దీంతోపాటు మామిడి చెట్టుకు అధికంగా సూర్య రశ్మి పడేలా ప్రతి ఏడాది కొమ్మలను కత్తిరించాలని ఆయన సూచించారు.చెన్నైకు చెరువుగా సత్యవేదు ప్రాంతం ఉండడం వల్ల మామిడికి మార్కెటింగ్ సదుపాయాలు కూడా అధికంగా ఉంటుందన్నారు.మామిడి సాగులో చంద్రియ విధానాన్ని అనుసరించాలన్నారు. మామిడి పూత దశలో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితులను నీళ్లు పెట్టరాదని ఆయన స్పష్టం చేశారు.స్థానిక వ్యవసాయ శాఖ ఏవో మురళి మాట్లాడుతూ మామిడి సాగులో సేంద్రియ విధానాన్ని మూడేళ్ల పాటు కొనసాగిస్తే సంబంధిత రైతులకు ఆర్గానిక్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆర్గానిక్ విధానం ద్వారా ప్రతి పంట సాగు చేయడానికి రైతులు మొగ్గు చూపాలన్నారు.ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ సరోజిని,ఉద్యానవనశాఖ అధికారిని రాధారాణి,ఏపీ ఐఐఏటీపీ అధికారి దేవకుమార్,ప్రజాప్రగతి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసులు,సచివాలయ వ్యవసాయ అసిస్టెంట్ రుద్రయ్య,మదన్ మోహన్,వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటేశులు పలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ వార్డు రూమును సద్వినియోగం చేసుకోండి

- ఇన్చార్జి డిసిహెచ్ఎస్ ప్రభావతి

విశాలాంధ్ర -చంద్రగిరి: లక్ష్యా కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన లేబర్ వార్డు రూమును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి ఇన్చార్జి డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతి తెలిపారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హరిప్రసాద్ తో కలిసి బుధవారం డాక్టర్ ప్రభావతి లేబర్ వార్డు రూమును ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా 200 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లకు ఈ అవకాశాన్ని మంజూరు చేసిందని తెలిపారు. ఈ లేబర్ రూంలో ఇంకుబేటర్స్ వాల్ మౌంటెడ్ ఆక్సిజన్ మీటర్లు ఆక్సిజన్ లాంటి 53 పరికరాల ను ప్రతి లేబర్ రూమ్ కి అందుబాటులో ఉంచి అప్పుడే పుట్టిన బిడ్డకు ఏమీ కాకుండా స్టాండర్డ్ జైడ్ లేబర్ రూమ్ ని స్థాపించడం జరిగిందన్నారు. లక్ష్య కార్యక్రమం ద్వారా మాతా శిశు మరణాలను తగ్గించేందుకే ప్రభుత్వం ఈ లేబర్ రూమ్ ను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఈ ఆసుపత్రిలో ప్రత్యేక నిపుణులైన గైనకాలజిస్టులు అనస్తీసియా డాక్టర్లు ఆర్థోపెడిక్ డాక్టర్లు ఉంటున్నారని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్లు రెడ్డప్ప అచ్యుత మమత సిబ్బంది పాల్గొన్నారు.

'యువగళం'కు రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: తెలుగేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రలో భోజన వసతి కోసం ఏర్పేడు మండల అధ్యక్షులు నైనాను పొన్నారావు బుధవారం రూ.50వేలు విరాళం అందజేశారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఈ విరాళం స్వీకరించారు. దాత పొన్నారావుకు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.

బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విదేశీ విద్యకు ప్రభుత్వం ఆర్థికసహాయం అందించాలి

- కలెక్టరేట్ కార్యాలయం ఎదుట టిడిపి నిరసన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వైసిపి ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన పాదయాత్రలో విదేశీ విద్యాదీవెన పథంకు రూ.20 లక్షల చొప్పున ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విదేశీ విద్యకు ప్రభుత్వం ఆర్థికసహాయం అందించాలని కోరుతూ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బడుగు, బలహీనవర్గాల నాయకులు బుధవారం తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు సూచనలతో,, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు పిలుపుమేరకు,,శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలతో,ఎస్సీ, ఎస్టీ, బిసి రాష్ట్ర, పార్లమెంటు, నియోజకవర్గం, నాయకులు నిరసనను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాములో నారా చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల కోసం 4923 మందికి విదేశాల్లో చదువుకునేందుకు పది లక్షలు నుంచి 15 లక్షల రూపాయలు చొప్పున 364 కోట్లు రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో విదేశీ విద్యా దీవెన అనే పథ కానికి 20 లక్షల రూపాయలు చొప్పున మా ప్రభుత్వ వస్తే మేము బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అందిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాల విద్యార్థులను కూడా మోసం చేస్తూ, ఈ వైసీపీ ప్రభుత్వంలో కేవలం 213 మందికి మాత్రమే విదేశీ విద్యను అందించినటువంటి ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ కి ఎస్సీ ఎస్టీ, బిసి నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపి , పార్లమెంట్ అధ్యక్షులు ఎస్సీ సెల్ బాబు , పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య , పార్లమెంటు ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మెరిమీ వెంకటసుబ్బయ్య , రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి నెమలూరు బుజ్జి , శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు చుక్కల రమేష్ , కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకంలో పనికి వచ్చిన కుటుంబాలనింటికి మార్చ్ 31 వ తేదీ లోపల 100 రోజుల పని దినాలు పూర్తి చేయాలి

- ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా శ్రీనివాస ప్రసాద్

విశాలాంధ్ర - ఏర్పేడు : ఉపాధి కూలీలకు విరివిగా పనులు కల్పించాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ డ్వామా శ్రీనివాస ప్రసాద్ ఫీల్డ్ అసిస్టెంట్ లకు సూచించారు. ఏర్పేడు మండలం లోని అంజిమేడు పంచాయతిలో ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న కూలీలతో మాట్లాడుతూ ప్రతీ రోజూ 257రూపాయలు కూలీ పొందేటట్లువేతన దారులు పనులూ చేయాలని కోరారు .అదేవి ధంగా యాప్ లో కూలీలు రెండు పూటలా పనులు చేస్తున్నపుడు అటెండెన్స్, పనులు వద్ద ఫోటోలు అప్లోడ్ చేయాలని కావున ఉపాధి హామీ పథకం కూలీలు కనీసము నాలుగు గంటలు పనులు చేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లు లకు కూలీలకు సహకరించాలని సూచించారు .అదే విధంగా కూలీలు ప్రతీ రోజూ పని చేసే దగ్గరికి లిజాబ్ కార్డులు తీసుకుని వచ్చి వివరాలు నమోదు చేయాలని, ప్రతీ పని దగ్గర వర్క్ సైట్ బోర్డులను ఏర్పాటు చేయాలని, వర్క్ ఫైల్స్ లో 14 అంశాలు 100% ఫైల్ లలో ఉండాలని, 7 రిజిస్టర్ లు 100% అప్డేట్ చేయాలని, కూలీలందరి ఆధార్ కార్డు వివరాలు జాబ్ కార్డులకు అనుసందానించడం వలన ద్వారా పేమెంట్ లు కూలీలు సులభంగా పొందుతారని తెలిపారు, ప్రతీ పంచాయతిలో కనీసము 3 గురు రైతుల వద్ద ఉపాధి హామీ పథకం ద్వార మునగ తోటలు సాగు చేయాలని ఆదేశించారు.అనంతరం ఏర్పేడు మండలము లోని టెక్నికల్ అసిస్టెంట్ క్లస్టర్ వారీగా, ఫీల్డ్ అసిస్టెంట్లు వారీగా గురు వారము పెట్ట వలసిన కూలీల టార్గెట్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో సి.డీ.సీ.ఎల్. అర్.సి చంద్ర శేఖర్ రాజు, బాలాజీ రావు,పటాభి రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు గీతాంజలి, మునీంద్రా వర్మ, సుధాకర్ రెడ్డి,ఈశ్వరయ్య,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా



విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేయండి

- రూరల్ ఇ.ఇ. వాసురెడ్డి

విశాలాంధ్ర - పాకాల : వ్యవసాయానికి గృహ అవసరాలకి వినియోగించే విద్యుత్ ను అంతరాయం లేకుండా సరఫరా చేయాలని తిరుపతి రూరల్ వాసిరెడ్డి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం పాకాల మండలంలోని పాకాల , దామల చెరువు సబ్ స్టేషన్లను ఈ.ఈ. వాసురెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో విద్యుత్ వినియోగం పెరగనున్న దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, సబ్ స్టేషన్ల నిర్వహణ ఇప్పటినుండి చేపట్టి వేసవికాలంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటిఅంతరాయం లేకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి. ఈ నరేంద్ర , ఏ .ఈ .లు ప్రశాంత్ , జనార్దన్ రావు లైన్ ఇన్స్పెక్టర్లు రామన్ , తులసి ప్రసాద్ , కిరణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఏడిగా బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర -కోట: కోట మండలం విద్యానగర్ విద్యుత్ ఏడిగా వర ప్రసాద్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ ఏడిగా పని చేస్తున్న దామోదర్ తిరుపతికి బదిలీ కావడంతో ఇక్కడ ఆయన స్థానంలో వరప్రసాద్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు దీంతో మండలంలోని పలువురు రైతులు సిబ్బంది శాలువాలలతో పూలమాలలతోసన్మానించి అభినందనలు తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవు

- పెళ్లకూరు ఎస్సై సిహెచ్ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర - పెళ్లకూరు : వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి రహదారి ప్రమాదాలను నివారించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. పిఎంకె పెట్రోల్ బంక్ జాతీ యరహదారి పై ద్విచక్ర వాహన తనిఖీలు నిర్వహించిన సందర్భంగా ఆయన హెల్మెట్, పత్రాలు లేని వాహనాలకి అపరాధ రుసుము విధిం చారు.పరిమితికి మించి ప్యాసింజర్‌లతో వెళుతున్న ఆటో వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. అతివేగం, మద్యపానం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు జాగ్రత్తగా వెళ్లాలన్నారు.ప్రతీ ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ తప్పక ధ రించాలని తెలిపారు.రహదారిపై ప్రయాణం చేసేటప్పుడు వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అవగాహన కల్పించారు. అతివేగం ప్రమాదా లకు కారణమని ప్రతీ ఒక్కరు నియంత్రణతో వాహనాలను నడిపించాలని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు అధిక శాతం ప్రజలు తలకు తీవ్ర గాయాలయ్యి మృత్యువాత పడుతున్నారన్నారు. హెల్మె ట్ ధరిస్తే ప్రమాదాలు జరిగినప్పటికీ చిన్న చిన్న గాయాలతో బయటపడవచ్చని తెలిపారు. ఇకపై హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండలంలోని వాహనచోదకులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాన్ని కాపాడుకోవాలని ఎస్సై తెలియజేశారు ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని సూచించారు. ప్రాణం విలువ చాలా విలువైందని వాహనచోదకులు తెలుసుకోవాలని తప్పనిసరిగా హెల్మెట్ ధరించు కోవాలని కోరారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని తెలియజేశారు.మైనర్లు వాహనాల్ని నడపకూడదని తెలియజేశారు.ఆయన వెంట పోలీస్ సిబ్బంది. ,రైటర్ కుమార్ రాజా, కానిస్టేబుల్ సునీల్, పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయం నందు మండలం కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణభారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయం నందు ముఖ్య అతిథులుగా బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు యం. నిషీధ రాజు పాల్గొన్నారు మరియు భారతీయ జనతా పార్టీ పుత్తూరు మండలం కార్యాలయం నందు మండలం కార్యవర్గ సమావేశం నిర్వహించారు నిషీధ రాజు మాట్లాడుతూ మన మోడీ ఎన్నో పథకాలు విద్యార్థులకు మహిళలకు బేటి బచావో భేటీ పఢో సురక్ష మాత్రు అభియాన్ మహిళా శక్తి కేంద్ర ప్రధానమంత్రి ఉజ్వల యోజన, మాతృ వందన యోజన, ఇలా పలు పథకాలు మన మహిళలకు కేటాయించారు మరియు ఫ్రీ రేషన్ ఫ్రీ వ్యాక్సినేషన్ ఇలా పథకాలు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చారు ఇకపోతే పార్టీ బలోపేతానికి వివిధ మోర్చల కమిటీలు, అలాగే బూత్ స్థాయిలో కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా కార్యకర్తలకు తెలియజేయాలని పేర్కొన్నారు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల, భారతీయ జనతా పార్టీ తరపున సన్నగా దయాకర్ రెడ్డి గెలిపించుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పుత్తూరు మండలం అధ్యక్షుడు ఈ. శ్రీధర్ జిల్లా టీచర్ సెల్ మెంబర్ మేకల సుబ్రమణ్యం జిల్లా కార్యదర్శి కోటకొండ బాబు మరియు మండలంలోని రూరల్ పుత్తూరు మండలం ప్రధాన కార్యదర్శి మునస్వామి ఉపాధ్యక్షుడు మధు, మణికంఠ , అధ్యక్షుడు కిషోర్ అధ్యక్షుడు హరి సీనియర్ నాయకులు శేఖర్ చక్రపాణి రెడ్డి రాజేంద్ర సుబ్రమణ్యం బూత్ అధ్యక్షులు,వివిదమోర్చాల అధ్యక్షులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహం చట్టరీత్యా నేరం

మహా శివరాత్రిలో బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు: సిఐ

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : నారాయణవనం మండలంలోని రానున్న మహా శివరాత్రి సందర్భంగా ఆలయాలలో బాల్యవివాహం జరుగుతుందని ముందస్తు సమాచారం ఉండడంతోవడ మాలపేట, నారాయణవనం,పిచ్చాటూరు,కె వి బి పురం మండలం పరిధిలో గల గుడిలో ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు పుత్తూరు రూరల్ సి ఐ సురేష్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా శివరాత్రి మం చి రోజు కావడంతో కొంతమంది తల్లిదండ్రులు అత్యుత్సాహపడి చిన్నపిల్లలకు వివాహాలు జరిపే స్తు న్నారుబాల్య వివాహాల ప్రభావం చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనా రోగ్యం పాలవుతారు.చిన్న వయస్సులోనే లైంగిక సంపర్కంతో బాటు,గర్భవతులు కావడం, దీనితో బాటు హెచ్.ఐ.వి,రక్త హీనత సోకదానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి (సన్నని నాళంలా వ్యాపి ంచే కురుపు) అవకాశం ఎక్కువ ఉంది.ఈ బాలికలకు హెూదా,శక్తి,పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు,లైంగిక వేధింపులకు,సామాజికంగా విడిగా ఉండడం వంటి పరిస్థితులకు గురౌతారు.బాల్య వివాహాల వలన చాలా మటుకు వారి చదువు ఆగిపోవడం,లేదా అర్ధవంతమైన పనిలేకపోవడం వలన పేదరికాన్ని అనుభవిం చవలసి వస్తుంది. బాల్య వివాహం లింగ వివక్ష,జబ్బులు,బీదరికమనే క్లిష్టమైన విష వలయం గా నిర్లక్ష్యానికి లోనౌతారు.లేత వయస్సులో వివాహాలు జరగడం వల్ల కాన్పు కష్టం కావటం వల్ల ప్రసూతి మరణాలు,శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి నారాయ ణవనం సర్కిల్ పరిధిలో ఏదైనా ఆలయాలలో బాల్య వివాహం జరుగుతున్నట్లు మీకు తెలిసినట్లయితే మాకు సమాచారం ఇవ్వాలని కోరిన పుత్తూరు రూరల్ సి ఐ సురేష్ కుమార్ అమ్మాయిలకు 18,అబ్బాయిలకు 21 సంవత్సరాలు దాటిన తరువాతే వివాహాలు జరిపించాలి,నిబంధనలకు విరుద్ధంగా వివాహాలు జరిపించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

జవహర్ నవోదయ విద్యాలయ ఎంట్రెన్స్ పరీక్షకు దరఖాస్తులకు ఫిబ్రవరి 15 వరకు గడువు పొడిగింపు"

విశాలాంధ్ర -తిరుపతి : బిపోటి పరీక్షల సమాచార కేంద్రం డైరక్టర్ డాఎయన్. విశ్వనాథ్ రెడ్డిస్థానిక తిరుపతి వరదరాజనగర్ లో ఉన్న విశ్వం పోటి పరీక్షల సమాచార కేంద్రంలో 2022 -2023 విద్యా సంవత్సరమునకు జాతీయ స్థాయి జవహర్ నవోదయ విద్యాలయ లో 6వ తరగతి ప్రవేశానికి సంబందించిన దరఖాస్తుల సమర్పించడానికి చివరి తేదీ 15 ఫిబ్రవరి 2023 వరకు పొడగించడమైందని, విశ్వం ఉచిత పోటీ పరీక్షల సమాచార కేంద్రంలో సమాచారం పొందవచ్చని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాఎయన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు. మరిన్ని వివరాల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

టీటీడీ అటవీ కార్మికుని మృతికి సిఐటియు నివాళి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : టీటీడీ అటవీ కార్మికుడు పద్మనాభం మృతికి తిరుపతి రూరల్ మండలం చిగురువాడలోని మృతుని స్వగృహంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్య దర్శి కందారపు మురళి బుధవారం నివాళు లర్పించారు. టిటిడి అటవీ కార్మికుల యూని యన్‌లో పద్మనాభం చురుగ్గా వ్యవహరిం చేవారని కందారపు మురళి వెల్లడించారు.అటవీ కార్మికుల సమస్యల పరిష్కారంకై జరిగిన అన్ని పోరాటాల్లో పద్మనాభం చురుగ్గా ఉండే వారని తెలిపారు. పద్మనాభం మరణం యూనియన్ కు తీరని నష్టమని కందారపు మురళి ఈ సందర్భంగా అన్నారు. టిటిడి అటవీ కార్మికుల యూని యన్ ఆధ్వ ర్యంలో పద్మనాభంకు ఘనంగా చిగురువాడలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో సిఐటియు నేత కందారపు మురళితో పాటు టీటీడీ అటవీ కార్మికుల యూనియన్ నేతలు ఈశ్వర్ రెడ్డి, సురేష్, సురేంద్ర, మునికృష్ణలతో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.